@KTBS NOT TO BE REPUBLISHED

అవరోహణ క్రమం:



మెట్లు దిగడం అవరోహణ క్రమం

కింది సంఖ్యల అవరోహణ క్రమంలో రాయండి.

ఉదాహరణ : 51, 48, 36, 40 ల అవరోహణ క్రమం రాయండి ?

- ఇచ్చిన సంఖ్యలలో అతి పెద్ద సంఖ్య గుర్తించి, మొదట చదరంలో రాయాలి.

→ [51] [ ] [ ] [ ]

- మిగిలిన సంఖ్యలలో పెద్ద సంఖ్యను గుర్తించి, రెండవ చదరంలో ప్రక్కనరాయండి.

→ [51] [48] [ ] [ ]

- మిగిలిన రెండు సంఖ్యలలో పెద్దసంఖ్యను గుర్తించి, మూడవ చదరంలో రాయండి.

→ [51] [48] [40] [ ]

- చివరలో ఒక సంఖ్య మిగులుతుంది. దానిని చివరి చదరంలో రాయండి.
  ఆ సంఖ్య వాటన్నింటిలో అతి చిన్న సంఖ్య అవుతుంది.

→ [51] [48] [40] [36]

అవరోహణ క్రమం = 51 48 40 36

@KTBS NOT TO BE REPUBLISHED

1) 42, 6, 48, 18 ల అవరోహణ క్రమం రాయండి ?

అవరోహణ క్రమం _____ _____ _____ _____

2) 28, 9, 16, 35 ల అవరోహణ క్రమం రాయండి ?

అవరోహణ క్రమం _____ _____ _____ _____

3) 96, 82, 8, 75 ల అవరోహణ క్రమం రాయండి ?

అవరోహణ క్రమం _____ _____ _____ _____

ఇచ్చిన సంఖ్యలను అవరోహణ క్రమంలో రాయండి :

ఉదాహరణ: 54, 96, 32, 98 → 98, 96, 54, 32

1)	42, 48, 56, 38				
2)	62, 69, 63, 60				
3)	96, 46, 26, 76				
4)	55, 75, 35, 95				
5)	11, 7, 15, 6				
6)	38, 46, 82, 78				

అవరోహణ క్రమం: ఎడరు నుండి కుడికి లేదా పైనుండి కిందింకి పెద్ద సంఖ్యనుండి చిన్ని సంఖ్యకు.

@KTBS NOT TO BE REPUBLISHED


ఇచ్చిన అంకెలతో సంఖ్యలు రాయడం:

ఇచ్చిన రెండు అంకెలతో రెండంకెల పెద్ద సంఖ్య మరియు చిన్న సంఖ్య రాయడం.


కార్యాచరణం 1 :


- ఇక్కడ రెండు మెరుపు అట్టలు మరియు స్థానవిలువల పలక వుంది.

4	7



- అంకెల మెరుపు అట్టలను స్థానవిలువల పలకలో అమర్చినప్పుడు వచ్చే సంఖ్యలు ఏవి ?

1) 


2) 

- 47 మరియు 74 లలో పెద్ద సంఖ్య ఏది ?
  74
- వాటిలో చిన్న సంఖ్య ఏది ?
  47

కార్యాచరణం 2 :

1) 2 మరియు 6 ఈ అంకెలతో ఏర్పడే పెద్ద సంఖ్య రాయండి:

- 2 మరియు 6 లలో పెద్ద సంఖ్య ఏది ? 6
  దానిని స్థాన విలువ పలకలోని పెద్ద స్థానంలో ఉట్టుంది.



- మరోక చిన్న అంకెను స్థానవిలువ పలకలో ఒక్కట్ల స్థానంలో వుంచండి.




- 2 మరియు 6 ను ఉపయోగించి రాయగలిగిన పెద్ద సంఖ్య 62.

@KTBS NOT TO BE REPUBLISHED

2) 2, 6 ఈ అంకెలను ఉపయోగించి, చిన్న సంఖ్య రాయండి.

- 2 మరియు 6 లలో చిన్న అంకె 2
- 2 ను స్థానవిలువ పదుల స్థానంలో అమర్చండి.
- మిగిలిన 6 ను స్థానవిలువల మిగిలిన స్థానంలో అమర్చండి.
- 2 మరియు 6 ను ఉపయోగించి రాయగలిగిన రెండంకెల చిన్న సంఖ్య 26





కార్యాచరణం 3 :

- 0 మరియు 7 ను ఉపయోగించి రాయగల రెండంకెల పెద్దసంఖ్య ఏది ?
- 0 మరియు 7 లో పెద్ద అంకె పలకలో పదులస్థానంలో ఉంచండి.
- మిగిలిన సంఖ్యను ఒక్కట్ల స్థానంలోవుంచండి.
- 0 మరియు 7 లలో ఏర్పడే పెద్ద సంఖ్య 70 అవుతుంది.





ఆలోచించండి : 0 మరియు 7 ను ఉపయోగించి రెండంకెల చిన్న సంఖ్య రాయడం సాధ్యమా ? రెండంకెల సంఖ్యను రాసేటప్పుడు పదుల స్థానంలో సున్నాను (0) ఉపయోగించిన అది ఒక అంకె సంఖ్య అవుతుంది (07) కాని రెండంకెల సంఖ్యకాదు. అందువల్ల 0 మరియు 7 ను ఉపయోగించి, ఒక సంఖ్యను మాత్రమే అంటే 70 మాత్రమే రాయగలం.

గుర్తుంచుకోండి.

రెండంకెల సంఖ్య రాసేటప్పుడు 0 ను పదుల స్థానంలో ఉపయోగించరాదు.

ఖాళీలను నింపండి.

1) 3 మరియు 5 ను ఉపయోగించి రాయగల రెండంకెల పెద్ద సంఖ్య-------


2) 7 మరియు 2 ను ఉపయోగించి రాయగల రెండంకెల పెద్ద సంఖ్య-------

3) 6 మరియు 5 ను ఉపయోగించి రాయగల రెండంకెల చిన్న సంఖ్య-------


NOT TO BE REPUBLISHED © KTRS

సంఖ్యా రేఖలు

కింది చిత్రాన్ని గమనించండి. మమతా తన దగ్గరున్న బొమ్మల్ని స్థంభం నుండి వరుసగా పేర్చింది.



అక్కడికి మమతా అన్న వచ్చాడు. స్థంభం నుండి ప్రారంభించి; బొమ్మల్ని వరుసగా సుద్దముక్క తో గీత గీశాడు. ప్రతి బొమ్మవుండే స్థానాన్ని గుర్తించి 1 నుండి ప్రారంభించి, క్రమసంఖ్యలు రాశాడు.



స్థంభం నుండిగల
1 వ బొమ్మ ఏది ?
బంతి బొమ్మ
4వ బొమ్మ ఏది ?
ఎలుగుబంటు బొమ్మ
ఫ్యాను ఎన్నవ బొమ్మ ?
ఐదవది
మమతా అన్న రాసిన రేఖ కింది విధంగావుంది. గమనించండి.

© KTBS NOT TO BE REPUBLISHED

స్థంభం



- రేఖను స్థంభం నుండి ప్రారంభించి గీయబడింది.
- ప్రారంభ బిందువు 0 అని గుర్తించబడినది.
- తరువాత రేఖను సమభాగాలుగా గీతలతో గుర్తించండి.
- ప్రతి భాగానికి వరుసగా సంఖ్యలు ఇవ్వబడినవి

దీనిని <u>సంఖ్యారేఖ</u> అంటారు
ఈ సంఖ్యా రేఖను గమనించి, వదిలిన సంఖ్యలను రాయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

1)



2)



అధ్యాయం - 3

I9H5A8

సంకలనం


ఈ అధ్యాయం నేర్చుకొన్న తరువాత మీరు:

- మొత్తం '99' కి మించకుండా రెండంకెల సంఖ్యలు దశకంలేకుండా కూడడం(సంకలనం) మరియు నిత్యజీవిత సమస్యలను సాధించడం.
- మొత్తం '99' కి మించకుండా రెండంకెల సంఖ్యలు దశకంతో సంకలనం (కూడడం) చేయడం మరియు నిత్యజీవిత సమస్యలను సాధించడం.
- సంఖ్యలు తికమక చేసి సంకలనం చేయడం.
- మొత్తం '9' కి మించకుండా సంఖ్యారేఖ సహాయంతో కూడడం.

© KSBS NOT TO BE REPUBLISHED

దశకం లేకుండా సంకలనం


కార్యాచరణం 1: రాణి మరియు మేరి స్టేషనరి అంగడికి వెళ్ళి, వారికి కావల్సిన పూసల్ని పదుల కట్టలలో మరియు విడిగా పెట్టారు. రాణికి 24 పూసలు, మేరికి 32 పూసలు కావాల్సివుంది. అంగడి అతను ఇద్దరికి కలిపి ఎన్ని పూసలు ఇచ్చాడు ?

	పూసలు	పదులు	విడిపూసలు (ఒక్కట్లు)
రాణి	24		
మేరి	32		

24 లో 2 పదులు 4 ఒక్కట్లు

32 లో 3 పదులు 2 ఒక్కట్లు

మొదట ఒక్కట్లను కూడవలెను



తరువాత పదులను కూడవలెను.



4 ఒక్కట్లు + 2 ఒక్కట్లు = 6 ఒక్కట్లు

2 పదులు + 3 పదులు = 5 పదులు

రాణికి కావాల్సిన పూసలు	24
మేరికి కావల్సిన పూసలు	32
మొత్తం పూసలు	**56**

+

ప	ఒ
2	4
3	6
5	6

5 పదులు + 6 ఒక్కట్లు = 56

అంగడి అతను రాణి మరియు మేరీలకు మొత్తం 56 పూసలు ఇచ్చాడు.

కార్యాచరణం 2: 12 **పూసలకు**, 41 **పూసల్ని కూడండి.**

పూసల సంఖ్య	పదులు	ఒక్కట్లు
12		
+ 41		
	5	3

@KTBS NOT TO BE REPUBLISHED


1 2 లో	1	పదులు	2	ఒక్కట్లు		
+ 4 1 లో	4	పదులు	1	ఒక్కట్లు	+	
మొత్తం	5	పదులు	3	ఒక్కట్లు		


= 53

ప	ఒ
1	2
4	1
5	3

కార్యాచరణం 3 :

ఒక అలమరలో 13 గణితం పుస్తకాలు, 22 విజ్ఞానం పుస్తకాలు వున్నాయి. అలమరలో వున్న మొత్తం పుస్తకాలెన్ని ?

	పుస్తకాలు	పదులు	ఒక్కట్లు
గణితం	1 3		
విజ్ఞానం	2 2		
మొత్తం	3 5	3	5




ఒక్కట్లు 3 + 2 = 5

పదులు 1 + 2 = 3

	ప	ఒ
	1	3
+	2	2
	3	5

కార్యాచరణం 4 :

ఒక పంచె వెల ₹ 52, ఒక టవల్ వెల ₹ 23 అయిన రెండింటి మొత్తం విలువ ఎంత ?

వస్తువులు	వెల	పదులు	ఒక్కట్లు
పంచె	₹ 52		
టవలు	₹ 23		
మొత్తం విలువ			

ఒక్కట్లు ☐ + ☐ = ☐

పదులు ☐ + ☐ = ☐


	ప	ఒ
	5	2
+	2	3

@KVBS NOT TO BE REPUBLISHED

గమనించండి.....

$$\begin{array}{rcl} 52 & \rightarrow & 50 + 2 \\ +\ 23 & \rightarrow & 20 + 3 \\ \hline 75 & \rightarrow & 70 + 5 \end{array}$$

దీనిని ఇలా కూడా చేయవచ్చు



$= 50 + 20 + 2 + 3$

$= 70 + 5$

$= 75$

మాదిరిలో చూపినట్లు సంకలనం చేయండి.

మాదిరి: $28 + 31 = 20 + 8 + 30 + 1$

$= 50 + 8 + 1$

$= 59$

1) $32 + 13 = \square + 2 + \square + 3$

$= \square + \square + 2 + 3$

$= \square + \square$

$= \square$

2) $50 + 14 = \square + \square + \square + \square$

$= \square + \square + \square + \square$

$= \square + \square$

$= \square$

3) $41 + 35 = \square + \square + \square + \square$

$= \square + \square + \square + \square$

$= \square + \square$


$= \square$

©KTBS NOT TO BE REPUBLISHED


II. మాదిరిలో చూపినట్లు పూసల చట్రం సహాయంతో కూడండి:

మాదిరి:


	2	3
+	1	1
	3	4




	5	2
+	2	0



	4	3
+		6



	1	8
+	3	0



© KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. ఖాళీలను నింపండి.

1) 11 + 13 = ☐

2) 16 + 10 = ☐

3) 23 + ☐ = 35

4) 40 + 33 = ☐

5) 20 + 19 = ☐


6) 10 + ☐ = 28

7) 14 + 14 = ☐

8) 35 + 31 = ☐

II. మాదిరిలాగా జతపరచండి.

1.	7 + 8	58
2.	13 + 4	28
3.	20 + 15	82
4.	10 + 18	17
5.	44 + 14	15
6.	71 + 11	35



III. క్రింది లెక్కలను చేయండి.

1) 4 3 + 1 4 _____ _____	2) 3 2 + 1 7 _____ _____	3) 2 4 + 1 0 _____ _____	4) 1 8 + 2 1 _____ _____	5) 4 5 + 1 2 _____ _____
6) 1 6 + 5 3 _____ _____	7) 6 4 + 2 2 _____ _____	8) 3 + 1 5 _____ _____	9) 2 2 + 4 4 _____ _____	10) 8 + 4 1 _____ _____

మీరే చేయండి:

కింది మాయా చదరాలలో అడ్డువరుస, నిలువ వరుస, మరియు మూలల్లో ఏవైనా మూడు సంఖ్యలను కూడిన మొత్తం ఒకటే వచ్చేలా మధ్య సంఖ్యను నింపండి :

9	4	5
2		10
7	8	3

11	6	7
4		12
9	10	5

10	5	6
3		11
8	9	4

@KTBS NOT TO BE REPUBLISHED

నిత్యజీవిత సమస్యలు.


IV. మాదిరిలో సూచించినట్లు నిత్యజీవిత సమస్యలను సాధించడం.

	మాదిరి: 12 మంది బాలురు, 17 మంది బాలికలున్న తరగతిలోని మొత్తం పిల్లలు ఎంతమంది.	తరగతిలోని బాలురు = 12 తరగతిలోని బాలికలు = 17 తరగతిలోని మొత్తం పిల్లలు = 29
1.	పాఠశాల ఆవరణలో 23 గులాబి మొక్కలు, 12 చామంతి మొక్కలు వున్నచో మొత్తం మొక్కలు ఎన్ని.	
2.	మేరి వద్ద 24 గోళీలు, హుసేన్ వద్ద 15 గోళీలు వున్నచో ఇద్దరి దగ్గరవున్న మొత్తం గోళీలు ఎన్ని.	
3.	బెలూన్ అమ్మేవాడి దగ్గర 13 పసుపురంగు, 4 ఎరుపు రంగు బెలూనులున్నచో అతనివద్ద వున్న మొత్తం బెలూనులు ఎన్ని.	
4.	మహేష్‌కు గణితంలో 44 మార్కులు, కన్నడంలో 32 మార్కులు వచ్చాయి. రెండింటిలో వచ్చిన మొత్తం మార్కులు ఎన్ని.	
5.	మమతా దగ్గర 51 గవ్వలు మేరి దగ్గర 13 గవ్వలు ఉన్నాయి. ఇద్దర గల మొత్తం గవ్వలు ఎన్ని ?	

@KTES NOT TO BE REPUBLISHED



దశకసహిత సంకలనం:

కార్యాచరణం 1 : పదుల కట్టలు మరియు ఒక్కట్ల పుల్లలను ఉపయోగించి చేయాలి. అమిత్ దగ్గర 26 కడ్డీలు, శ్వేత దగ్గర 38 కడ్డీలున్నాయి. ఇద్దరి దగ్గరవున్న మొత్తం కడ్డీలు ఎన్నవుతాయి.

1వ దశ	కడ్డీల సంఖ్య	పదులు	ఒక్కట్లు
అమిత్	2 6		
శ్వేత	+ 3 8		

26 లో 2 పదులు 6 ఒక్కట్లున్నాయి.

38 లో 3 పదులు 8 ఒక్కట్లున్నాయి.

2వ దశ	కడ్డీల సంఖ్య	పదులు	ఒక్కట్లు
అమిత్	2 6		
శ్వేత	+ 3 8		

6 ఒక్కట్లకు 8 ఒక్కట్లు చేర్చిన 6 + 8 = 14 వస్తుంది.

దీనిని ఒక 10 కట్టచేసి, పదుల స్థానానికి మార్చాలి. మిగిలినవి ఒక్కట్ల స్థానంలో వుంచాలి.

3వ దశ	మొత్తం 60 + 4 = 64		

(1)

	ప	ఒ
	2	6
+	3	8
	6	4


6 + 8 = 14

1 + 2 + 3 = 6

@KTBS NOT TO BE REPUBLISHED

కార్యాచరణం 2 :

39 కి 43 **ను కూడడం.**



	ప	ఒ
	3	9
+	4	3
	8	2

9 + 3 = 12

1 + 3 + 4 = 8

కార్యాచరణం 3 :

ఒక్కట్లు మరియు పదుల కార్డులను ఉపయోగించి సంకలనం ఆట.

1 ల కార్డులు 19, 10 ల కార్డులు తయారు చేసుకోవాలి.


1 ల కార్డులు 10, 10 ల కార్డు 1 ఉపయోగించాలి.

1 = ఒక్కట్ల కార్డు

10 = పదుల కార్డు 1 1 1 1 1 1 1 1 1 1 = 10

36 కి 27 ను కూడిన,

మాదరి:




	ప	ఒ
	3	6
+	2	7
	6	3

6 ఒక్కట్లు, 7 ఒక్కట్లు కలిపిన 6 + 7 = 13 ఒక్కట్లు అవుతాయి.

1 + 3 + 2 పదులను కలిపిన 6 పదులవుతాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

పైన చూపినట్లు విడదీయండి.




ప	ఒ
4	8
2	4
7	2

8 + 4 = 48

1 + 4 + 2 = 7

1)




ప	ఒ
5	3
2	7

3 +7 = ☐

☐ +5+ 2 = ☐

2)




ప	ఒ
3	4
0	8

4 + 8 = ☐

☐ + 3 = ☐

3)




ప	ఒ
2	5
1	8

5 + 8 = ☐

☐ + 2 +1 = ☐

4)



ప	ఒ
3	3
2	9


3+9= ☐

☐ +3+2= ☐


© QKTBS NOT TO BE REPUBLISHED

I మాదరిలో చూపినట్లు పూసల చట్రంతో కూడండి.


మాదరి :




1)




2)



3)




4)



@KTBS NOT TO BE REPUBLISHED

గమనించండి :



@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది లెక్కల్ని చేయండి:

1) 3 8 + 1 9	2) 2 6 + 1 7	3) 4 4 + 3 7	4) 5 9 + 2 3	5) 4 8 + 1 2
6) 3 6 1 1 + 1 4	7) 2 8 1 0 + 1 6	8) 4 1 1 4 + 1 8	9) 1 3 8 + 1 9	10) 1 0 3 6 + 4 4

II. మాదరిలో చూపినట్లు నిత్యజీవిత సమస్యల్ని సాధించండి:

	మాదరి : రేఖాదగ్గర ₹48 వున్నాయి. వాళ్ళ నాన్న ₹ 20. ఇచ్చారు. రేఖ వద్దవున్న మొత్తం డబ్బు ఎంత ?	రేఖ వద్ద వున్న డబ్బు = ₹ 48 నాన్న ఇచ్చిన డబ్బు = ₹ 26 మొత్తం డబ్బు = ₹ 74
1.	ఒక పాఠశాలలో ఒకటవ తరగతిలో 29 మంది. రెండవ తరగతిలో 38 మంది పిల్లలున్నారు. రెండు తరగతుల మొత్తం పిల్లల సంఖ్య ఎంత ?	
2.	హుసేన్ వద్ద 13 చాక్లెట్లున్నాయి. రజియా వద్ద 18 చాక్లెట్లున్నాయి. ఇద్దరి వద్దవున్న మొత్తం చాక్లెట్లు ఎన్ని.	
3.	ఒక కి. గ్రాం. వంకాయల వెల ₹.24 మరియు ఒక కి.గ్రాం క్యారెట్ల వెల ₹.18 అయిన రెండింట మొత్తం వెల ఎంత ?	
4.	క్రికెట్ ఆటగాడు. ఆటలోని మొదటి ఇన్నింగ్స్‌లో 52 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 19 పరుగులు చేసిన అతని మొత్తం పరుగులెన్ని.	
5.	కొబ్బరికాయల వ్యాపారి మొదటి రోజు 28 కాయలు, రెండవ రోజు 26 కాయలు అమ్మిన, రెండురోజుల్లో అమ్మిన మొత్తం కాయలెన్ని ?	


@KTBS NOT TO BE REPUBLISHED

సంఖ్యలను తారు మారు చేసి సంకలనం చేయడం:

వీణా, పవన్ బడి నుండి ఇంటికి వెళ్ళేటప్పుడు సంకలనం గురించి ఒకరికోకరు ఇలా చర్చించుకుంటున్నారు.




© @KTBS NOT TO BE REPUBLISHED



$3 + 2 = 5$


$2 + 3 = 5$

$\boxed{3 + 2 = 2 + 3}$






8 కి 3 ను కలుపు, అలాగే 3 కు 8 ని కలుపు.



$8 + 3 = 11$



$3 + \square = 11$


$8 + \square = 3 + \square$

దీని వలన నీకేమి తెలిసింది?

సంఖ్యలను తారుమారు చేసి, కూడిననూ కూడా మొత్తం ఒకటే అవుతుంది.

అభ్యాసాలు


I. కింది చిత్రాల్ని చూసి, ఖాళీస్థలను నింపండి:



$\square + \square = \square + 2$

©KSEBS NOT TO BE REPUBLISHED


2)



☐ + ☐ + ☐ = 2 + ☐ + ☐

6 = 6

3)



☐ + ☐ + ☐ = ☐ + ☐ + ☐

☐ = ☐

II. మాదిరిలో చూపినట్లు కింది ఖాళీలను నింపండి:

మాదిరి **1**: 22 + 13 = 13 + 22

1) 38 + 19 = ☐ + ☐

2) 43 + ☐ = 17 + ☐

3) 13 + 24 = ☐ + ☐

4) ☐ + 51 = ☐ + 11

5) 81 + ☐ = 9 + ☐

మాదిరి **2**: 3 + 18 + 7 = 7 + 18 + 3

1) 24 + 13 + 11 = ☐ + 13 + ☐

2) ☐ + 5 + 34 = 34 + ☐ + 18

3) 41 + ☐ + ☐ = 18 + 13 + ☐

4) 0 + 30 + 18 = ☐ + ☐ + ☐

5) 31 + ☐ + ☐ = 10 + 1 + ☐

© SCERT NOT TO BE REPUBLISHED

III. మాదరిలో చూపినట్లు జితపర్చండి:

1) 38 + 46	9 + 3 + 34
2) 54 + 69	19 + 24
3) 13 + 11 + 17	18 + 56
4) 24 + 19	46 + 38
5) 56 + 18	11 + 17 +13
6) 3 + 9 + 34	69 + 54

౩.౩ సంఖ్యా రేఖపై సంకలనం


రజియా మరియు సోఫియా స్నేహితురాళ్ళు. వాళ్ళు తాడాట (స్కిప్పింగ్) ఆడుతున్నారు. రెండు సార్లు ఎగిరినప్పుడు ఎన్ని అడుగులు వేశారు అని లెక్కిస్తున్నారు.

రజియా మొదట ఎగిరినప్పుడు 3 అడుగులు అంటే '3' ను చేరుతుంది. రెండవసారి ఎగిరినప్పుడు 2 అడుగులు ఎగిరింది అయితే ఇప్పుడు రజియా ఏ సంఖ్యను చేరుతుంది.



3 + 2 = 5

సోఫియా మొదట ఎగిరినప్పుడు 4ను చేరింది. రెండవ సారి 3 అడుగులు ఎగిరిన సోఫియా ఏ సంఖ్యను చేరుతుంది.



☐ + ☐ = ☐

బొమ్మను చూసి సంకలనం చేయండి:




☐ + ☐ = ☐

©KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు


మాదిరలో చూపినట్లు సంఖ్యారేఖ సహాయంతో ఖాళీలను నింపండి:

మాదిరి:




4 + 3 = 7

1)




☐ + ☐ = ☐

2)



☐ + ☐ = ☐

3)




☐ + ☐ = ☐

@KTBS NOT TO BE REPUBLISHED


II. మాదరిలో చూసినట్లు సంఖ్యారేఖపైన గీతలు గీసి, సంకలనం చేయండి:

మాదిరి:




6 + 2 = 8

1)




1 + 5 = ☐

2)




3 + 6 = ☐

3)



4 + 4 = ☐

4)



5 + 2 = ☐

సంకల్యం + సంకలకం = మొత్తం

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం - 4

వ్యవకలనం

P8K7S4

ఈ అధ్యాయం నేర్చుకున్న తరువాత మీరు:

- దశకం లేకుండా రెండంకెల సంఖ్యలను తీసివేయడం (వ్యవకలనం మరియు నిత్యజీవిత సమస్యలను సాధించడం.
- దశకంతో రెండంకెల సంఖ్యలను తీసివేయడం (వ్యవకలనం) మరియు నిత్యజీవిత సమస్యలను సాధించడం.
- 'సున్నం' తో సంకలనం మరియు వ్యవకలనం.
- అందాజు మొత్తం, అందాజు తేడాను కనిపెట్టడం.
- సరళ సంకలనం, సరళ వ్యవకలనం మరియు నిత్యజీవిత సమస్యలను సాధించడం.
- మౌఖిక సంకలనం, వ్యవకలనం మరియు నిత్యజీవిత సమస్యలను సాధించడం.
- సంకలనం మరియు వ్యవకలన సమస్యలను తెలుసుకోవడం.

@KTBS NOT TO BE REPUBLISHED

దశక రహిత వ్యవకలనం

ఉదాహరణ 1: ఉమేష్ దగ్గర 28 పెన్సిళ్ళు ఉండెను, వాటిలో 16 పెన్సిళ్ళను రాసి ఉపయోగిస్తే మిగిలిన పెన్సిళ్ళు ఎన్ని?

	పదులు	ఒక్కట్లు
28		𝍸𝍸|||
-16		𝍸𝍸
12		11

	ప	ఒ
	2	8
−	1	6
	1	2

2 - 1 = [1]

8 - 6 = [2]

28 లో [2] పదులు [8] ఒక్కట్లు గలవు.

16 లో [1] పది [6] ఒక్కట్లు గలవు

8 ఒక్కట్లలో 6 ఒక్కట్లు తీసివేయగా [2] ఒక్కట్లు మిగులును.

2 పదులలో 1 పది తీసివేయగా [1] పది మిగులును.

ఉదాహరణ 2:

పవిత్ర దగ్గర 36 రూపాయలు ఉండెను, ఆందులో 23 రూపాయలు ఖర్చు చేసిన ఆమె దగ్గర మిగిలిన డబ్బెంత ?

	పదులు	ఒక్కట్లు
36		111
-23		111
13	1	3

	ప	ఒ
	3	6
–	2	3
	1	2

3 - 2 = [1]

6 - 3 = [3]

36 లో [3] పదులు [6] ఒక్కట్లు గలవు



23 లో [2] పదులు [3] ఒక్కట్లు గలవు

6 ఒక్కట్లలో 3 ఒక్కట్లు తేసివేయగా [3] ఒక్కట్లు మిగులుతుంది.

3 పదులలో 2 పదులను తేసివేయగా [1] పదులు మిగులుతుంది.

ఉదాహరణ 3:

కమల దగ్గర 46 పూసలుండెను. వాటిలో 25 పూసలను సవితాకు ఇవగా కమల దగ్గర మిగిలిన పూసలెంత ?

	పదులు	ఒక్కట్లు
46		
-25		
21	2	1

4 6

- 2 5 6 -5 = [1]

4-2 = [2] ⟶ [2] [1] ⟵

	ప	ఒ
	4	6
–	2	5

NOT TO BE REPUBLISHED ©KSTBS

ఉదాహరణ 4: 29 **లో** 17 **ను తేసివేయండి.**

29		
–17		

	ప	ఒ
	2	9
–	1	7

2 - 1 = ☐ 9 - 7 = ☐

ఉదాహరణ 5: రాధ దగ్గర ₹ 45 వుండేది. ఆమె అంగడికి వెళ్ళి ₹ 32లకు. జ్యామితి పెట్టె తెచ్చింది.- తరువాత రాధ వద్దవున్న డబ్బు ఎంత?

రాధవద్దవున్న డబ్బు	45	10 ~~10~~ ~~10~~ ~~10~~	~~1~~ ~~1~~ 1 1 1
జ్యామితి పెట్టె వెల	–32	~~10~~ ~~10~~ ~~10~~	~~1~~ ~~1~~
మిగిలిన డబ్బు	13	10	1 1 1

5 ఒక్కట్లలో 2 ఒక్కట్లు తీసివేసిన మిగిలిన ఒక్కట్లు ☐

4 పదులలో 3 పదులను తీసివేసిన, మిగిలిన పదులు ☐

	ప	ఒ
	4	5
–	3	2
	1	3

4 - 3 = 1 5 - 2 = 3

= ₹**13**

NOT TO BE REPUBLISHED @KVBS

అభ్యాసాలు

I. మాదిరిలాగా వ్యవకలన లెక్కలు చేయండి :

మాదిరి:

	పదులు	ఒక్కట్లు
38	10 10 ~~10~~	1 1 1 1 ~~1~~ ~~1~~ ~~1~~ ~~1~~
- 14	~~10~~	~~1~~ ~~1~~ ~~1~~ ~~1~~
24	10 10	1 1 1 1

ప	ఒ
3	8
− 1	4
2	4

8 - 4 = 4

3 - 1 = 2

1)

	పదులు	ఒక్కట్లు
48	10 10 10 10	||||||||
-27	10 10	||||||

ప	ఒ
4	8
− 2	7

8 - 7 = ☐

4 - 2 = ☐

2)

	పదులు	ఒక్కట్లు
36	10 10 10	||||||
-13	10	|||

ప	ఒ
3	6
− 1	3

6 - 3 = ☐

3 - 1 = ☐

3)

	పదులు	ఒక్కట్లు
65	10 10 10 10 10 10	|||||
-21	10 10	|

ప	ఒ
6	5
− 2	1

5 - 1 = ☐

6 - 2 = ☐

© KSBS NOT TO BE REPUBLISHED

II. మాదరిలో చూపివట్లు తీసివేయండి.

మాదరి:

45 లో 32 ను తీసివేసిన

ప	ఒ
4	5
-3	2
1	3

5 ఒక్కట్లలో 2 ఒక్కట్లు తీసివేసిన ☐ ఒక్కట్లు మిగులును.

4 పదులలో 3 పదని తీసివేసిన ☐ పదులు మిగులును.

1) 39 నుండి 27 ని తీసివేయండి.

ప	ఒ
3	9
-2	7

9 ఒక్కట్లలో 7 ఒక్కట్లు తీసివేసిన ☐ ఒక్కట్లు మిగులును.

3 పదులలో 2 పదని తీసివేసిన ☐ పదులు మిగులును.

2) 66 నుండి 22ని తీసివేయండి.

ప	ఒ
6	6
-2	2

6 ఒక్కట్లలో 2 ఒక్కట్లు తీసివేసిన ☐ ఒక్కట్లు మిగులును.

6 పదులలో 2 పదని తీసివేసిన ☐ పదులు మిగులును.

3) 48 నుండి 10 ని తీసివేయండి.

ప	ఒ
6	6
-2	2

8 ఒక్కట్లలో 0 ఒక్కట్లు తీసివేసిన ☐ ఒక్కట్లు మిగులును.

4 పదులలో 1 పదని తీసివేసిన ☐ పదులు మిగులును.

4) 39 నుండి 10 ని తీసివేయండి.

ప	ఒ
3	9
-1	7

9 ఒక్కట్లలో 7 ఒక్కట్లు తీసివేసిన ☐ ఒక్కట్లు మిగులును.


3 పదులలో 1 పదని తీసివేసిన ☐ పదులు మిగులును.

@KTBS NOT TO BE REPUBLISHED

కార్యాచరణం:

చీమల ఆట

ఒక చీమ 56 వ గదిలోఉంది. అది క్రమంగా వెనక్కి జరుగురూ వెళ్తుంది. చిత్రాన్ని గమనించండి.



ఉదాహరణ :

56 వ గది నుండి చీమ క్రమంగా 11 గదులు వెనక్కి పోతే అది చేరిన గదికి ఎరుపు రంగు నింపండి.

56 - 11 = ☐

56 వ గది నుండి చీమ

16 గదులు క్రమంగా వెనక్కి పోతే అది చేరు గదికి నీలం రంగు వేయండి.

56 - 16 = ☐

చిమ 18వ గది నుండి వెనక్కి పోతే అది చేరు గదికి పచ్చరంగు వేయండి.

56 - 18 = ☐

చీమ 21వ గదినుండి వెనక్కి పోతే అది చేరుగదికి పసుపురంగు వేయండి.

56 - 21 = ☐

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. ఈ కింది వ్యవకలన లెక్కల్ని చేయండి.

1)	4	8	2)	3	7	3)	7	5	4)	8	8	5)	3	6
-	2	3	-	1	6	-	5	3	-	1	2	-	1	3

6)	4	9	7)	6	5	8)	5	7	9)	4	6	10)	5	4
-	1	5	-	2	4	-	3	6	-	2	6	-	2	0

II. ఖాళీలను నింపండి:

1)	35	-	☐	=	25	6)	43	- 11	= ☐
2)	23	-	☐	=	10	7)	59	- 17	= ☐
3)	18	- 8	=	☐		8)	62	- ☐	= 10
4)	55	-	☐	=	43	9)	76	- ☐	= 50
5)	☐	- 20	=	50		10)	39	- ☐	= 21

III. అంబుజ లెక్కల పేజీలో వర్షపునీళ్ళు పడి, కొన్ని సంఖ్యలు కనిపించడం లేదు. కనిపించని సంఖ్యలు రాయండి:

1)	4	9	2)	☐	8	3)	4	5	4)	8	8
-	3	☐	-	1	2	-	☐	☐	-	6	☐
	1	3		4	6		3	5		☐	3

6)	7	5	7)	1	9	8)	6	8	9)	9	4
-	1	☐	-		☐	-	☐	8	-	☐	0
	6	0		1	1		5	0		3	4

@KTBS NOT TO BE REPUBLISHED

I. మాదిరిలో చూపినట్లు నిత్యజీవిత సమస్యల్ని సాధించండి.

మాదరి:

రమేష్ వద్ద 24 చాక్లెట్లున్నాయి. అతడు తన పుట్టిన రోజున 13 చాక్లెట్లను స్నేహితులకు పంచిన, మిగిలిన చాక్లెట్లు ఎన్ని.	రమేష్ వద్ద వున్న చాక్లెట్లు 24 స్నేహితులకు పంచినవి -13 మిగిలిన చాక్లెట్లు 11
1) ఒక తరగతిలో 38 మంది విద్యార్థులలో 16 మంది నడచి వస్తారు. మిగిలినవాళ్ళు సైకిలుపై వస్తారు. సైకిలులోవచ్చేవారు ఎంత మంది.	
2) వినయ్ వద్ద ₹ 43 వుండేవి. అందులోనుంచి ₹ 31 నోటుపుస్తకం కొన్నాడు. అతని వద్ద మిగిలిన డబ్బుఎంత ?	
3) గులాబి పూల వ్యాపారి వద్ద 39 గులాబిపూలున్నాయి. అందులో 18 పూలను అమ్మిన మిగిలినవి పూతిన్ని ?	
4) ట్రక్‌లో 89 సంచుల బియ్యం వుండేవి. ఒక అంగడిలో 36 సంచులను దింపిన ట్రక్‌లో మిగిలిన సంచులెన్ని.	
5) సుదర్శన్ పిక్నిక్ కోసం తండ్రివద్ద ₹ 80 తీసుకొన్ని, ₹ 50 ఖర్చు చేసినాడు. అతని పథద మిగిలిన సొమ్ము ఎంత ?	

© KTBS NOT TO BE REPUBLISHED

దశక సహిత వ్యవకలనం:


ఉదాహరణ 1: రామయ్య దగ్గర 43 గొర్రెలు ఉండేవి. వాటిలో 19 గొర్రెలు అమ్మాడు. రామయ్య దగ్గర మిగిలిన గొర్రెలెన్ని ?

		పదులు	ఒక్కట్లు
మొత్తం గొర్రెలు	4 3		|||
అమ్మిన గొర్రెలు	-1 9		|||||||||

3 ఒక్కట్లలో 9 ఒక్కట్లను తీసివేయుటకు సాధ్యంకాదు. కావున పదులస్థానం నుండి ఒక పదిని తీసుకొని, ఒక్కట్లుగా పరివర్తించండి. ఇప్పుడు 13 ఒక్కట్లు గలవు.

		పదులు	ఒక్కట్లు
మొత్తం గొర్రెలు	43		
అమ్మిన గొర్రెలు	-19		
మిగిలిన గొర్రెలు	24		||||


1 ఒక్కట్లలో 9 ఒక్కట్లను తీసివేయగా 4 ఒక్కట్లు మిగులును. తరువాత 10 ల స్థానంలో 3 పదులుగలవు. కావున 1 పది తీసివేసిన 2 పదులు మిగులును.




@KTBS NOT TO BE REPUBLISHED

ఉదాహరణ 2: 32 **నుండి** 17 **ను తీసివేయండి.**

	పదులు	ఒక్కట్లు
32		
-17		



	పదులు	ఒక్కట్లు
32		
- 17		
15	1	5

=15

@KTBC NOT TO BE REPUBLISHED

కార్డు ఉపయోగించి, వ్యవకలనం

1 యొక్క ఇరవై 10 యొక్క పది మెరుపు అట్టలు (కార్డులు) తయారు చేసుకుని, వాటిని ఉపయోగించి, వ్యవకలన లెక్కలు చేయడం.

ఉదాహరణ 1: 44 లో 18 ను తీసివేయండి.


	పదులు	ఒక్కట్లు
44	10 10 10 10	1 1 1 1
-18	10	1 1 1 1 1 1 1 1

4 ఒక్కట్లలో 8 ఒక్కట్లు తీయలేము. అందువల్ల పదుల స్థానం నుండి ఒక పదిని ఒకట్ల స్థానానికి మార్చండి.

ఇప్పుడు ఒకట్ల స్థానంలో 10 + 4 = 14 ఒకట్లయ్యాయి.

14 ఒకట్లనుండి 8 ఒకట్లు తీసివేసినప్పుడు 6 ఒకట్లు మిగులుతాయి.


ఇప్పుడు పదుల స్థానంలో 4 పదులకు బదులుగా 3 పదులు మిగిలాయి. అందువల్ల 1 పది తీసినప్పుడు 2 పదులు మిగులుతాయి.




అభ్యాసాలు

I. మాదరిలో చూపిన విధంగా, కింది లెక్కలను చేయండి.

మాదరి:




1)




1)

@KTBS NOT TO BE REPUBLISHED


2)



3)



4)



@KVBS NOT TO BE REPUBLISHED

II. మాదరిలో చూపిన విధంగా, ఈ కింది వ్యవకలన లెక్కలను చేయండి.

మాదరి:

4 5 -2 7 ——	3 10 ~~4~~ 5 -2 6 1 8	10 + 5 =15 15 -7 = 8 3 -7 = 1

1) 8 1 -4 6 _____	7 10 8 1 -4 6 _____	10 + 1 =11 11 - 6 = ☐ 7 -4 = ☐
2) 6 0 -3 7 _____	5 10 6 0 -3 7 _____	10 + 0 =10 10 - 7 = ☐ 5 -3 = ☐
3) 4 3 -1 4 _____	3 10 4 3 -1 4 _____	10 + 3 =13 13 - 4 = ☐ 3 -1 = ☐
4) 2 3 -1 8 _____	1 10 2 5 -1 6 _____	10 + 5 =15 15 - 8 = ☐ 1 -1 = ☐
4) 4 2 -1 8 _____	3 10 4 2 -2 7 _____	10 + 2 =12 12 - 7 = ☐ 3 -2 = ☐

@KTBS NOT TO BE REPUBLISHED

III. కింది తీసివేత లెక్కలను చేయండి.

1) 3 2 - 1 9 = _____

2) 4 4 - 2 7 = _____

3) 6 1 - 3 7 = _____

4) 7 6 - 1 8 = _____

5) 2 0 - 1 3 = _____

6) 30 - 12 = ☐

7) 72 - 28 = ☐

8) 60 - 19 = ☐

9) 52 - 14 = ☐

10) 45 - 26 = ☐

IV. తాళం పైన వున్న లెక్కలు చేసి, తాళం చెవి పైనవున్న జవాబుకు సరి పోవు తాళం చెవితో జతపర్చండ.

1) 

2) 

3) 

4) 

5) 











@KTBS NOT TO BE REPUBLISHED

నిత్య జీవిత వ్యవకలన సమస్యలు:

మాదిరిలో చూపినట్లు వ్యవకలన సమస్యలను సాధించండి:

	మాదరి : ప్రవీణ్ దగ్గర ₹ 43 వుండేవి అందులో ₹14 ఖర్చు చేసిన మిగిలిన డబ్బు ఎంత ?	ప్రవీణ్ వద్ద వున్న డబ్బు = ₹ 43 ఖర్చు చేసిన డబ్బు = ₹ 14 మిగిలిన డబ్బు = ₹ 29
1.	విమల వద్ద 34 పూసలుండేవి అందులో 26 పూసల్ని దండగా చేసింది. తన దగ్గర మిగిలిన పూసలెన్ని.	
2.	మామిడి పళ్ళ వ్యాపారి వద్ద 36 పండ్లుండేవి; 17 పండ్లు అమ్మిన మిగిలిన పండ్లు ఎన్ని.	
3.	రమేష్ ₹ 24 వెల గల నోటుపుస్తకం కొన్నాడు. అంగడి వానికి ₹ 50 ఇచ్చిన మిగిల సొమ్ము ఎంత ?	
4.	84 చాక్లెట్లలో 56 చాక్లెట్లు పంచిన మిగిలినవి ఎన్ని ?	

@KTBS NOT TO BE REPUBLISHED

సున్నతో సంకలనం:

క్రికెట్ ఆటగాడు మొదటి ఓవర్‌లో 8 పరుగులు చేశాడు తరువాత ఓవర్‌లో పరుగ–ులు చేయలేక పోయాడు. అయిన రెండు ఓవర్లలో చేసిన పరుగులెన్ని.

$8 + 0 = 8$

$$\begin{array}{r} 8 \\ +\ 0 \\ \hline 8 \end{array}$$

బెలూన్‌ల వ్యాపారి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 10 బెలూన్‌లు అమ్మినాడు. మధ్యాహ్నం తరువాత ఒకటి కూడా అమ్మలేక పోయాడు. అయివ అతను అమ్మిన బెలూన్‌లు ఎన్ని ?

$10 + 0 = 10$

$$\begin{array}{r} 10 \\ +\ 0 \\ \hline 10 \end{array}$$

ఏదైనా సంఖ్య సున్నను కూడినప్పుడు వచ్చే మొత్తం అదే సంఖ్య వస్తుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది సంఖ్యల మొత్తం రాయండి:

1) $3 + 0 =$ ☐
2) $5 + 0 =$ ☐
3) $11 + 0 =$ ☐
4) $0 + 13 =$ ☐
5) $54 + 0 =$ ☐
6) $22 + 0 =$ ☐

II. ఖాళీలను పూరించండి:

1) ☐ $+ 0 = 6$
2) $7 +$ ☐ $= 7$
3) $8 + 0 =$ ☐
4) $18 +$ ☐ $=$ ☐
5) 0 $+ 17 =$ ☐
6) $35 + 0 =$ ☐

సున్నతో వ్యవకలనం:

- శ్వేత దగ్గర ₹ 9 వుంది, ఈరోజు ఆమె ఖర్చు చేయలేదు అయితే శ్వేత దగ్గరన్ను డబ్బు ఎంత ?

  9 - 0 = 9

  $$\begin{array}{r} 9 \\ -\ 0 \\ \hline 9 \end{array}$$

- ఒక వ్యాపారి దగ్గర 8 గుమ్మడి కాయలున్నాయి. మధ్యాహ్నం వరకు ఒక్క కాయకూడా అమ్మలేకపోయాడు. అయిన వ్యపారి దగ్గర వున్న కాయలు ఎన్ని ?

  8 - 0 = 8

  $$\begin{array}{r} 8 \\ -\ 0 \\ \hline 8 \end{array}$$

ఏదైనా సంఖ్యనుండి సున్నను తీసివేసిన వచ్చే వ్యత్యాసం అదే సంఖ్య వస్తుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. తేడాను కనుక్కోండి.

1) 1- 0 = ☐
2) 5 - 0 = ☐
3) 13 - 0 = ☐
4) 28 - 0 = ☐
5) 21 - 0 = ☐
6) 53 - 0 = ☐

II. గీత గీసి జతపరచండి.

'ఎ' పట్టిక	'బి' పట్టిక
1) 20 - 0	17 ☐
2) 44 - 0	20 ☐
3) 36 - 0	18 ☐
4) 18 - 0	36 ☐
5) 17 - 0	44 ☐

అందాజు మొత్తం మరియు అందాజు తేడా.

రేఖ, సునీల్ వాళ్ళనాన్నతో కలిసి సంతకు వెళ్ళారు. సంతలో కొబ్బరి కాయలు, కూరగాయలు, పండ్లు మొదలైనవి చిన్న చిన్న కుప్పలుగా పెట్టి అమ్ముతున్నారు. అక్కడి వస్తువులను ఖచ్చితంగా కొలవనిదే అందాజుతో తీసుకోవడం పిల్లలు గమనించారు.



ఒక కుప్పలో ఎన్ని కీరదోసకాయలున్నాయి ?

బుట్టలోవున్న అరటిపళ్ళు ఎన్ని ?


ద్రాక్ష గుత్తిలోవున్న ద్రాక్ష పళ్ళు ఎన్ని ?

ఒక కుప్పలోవున్న కొబ్బరికాయ లెన్ని ?

వీటి మొత్తాన్ని అంజువేయడం ద్వారా కనుక్కోగలరు.

NOT TO BE REPUBLISHED

అందాజు విలువను గుర్తించండి.




పై సంఖ్యా రేఖను గమనించండి:

32 ను పదుల స్థానానికి అందాజు వేసినప్పుడు

32, 30 కి దగ్గరలో వుంది.

32, 40 కి దూరంగావుంది.

అందువల్ల 32 **ను** 30 **కి అందాజు వేయబడింది.**



77 ను పదుల స్థానానికి అందాజు వేసినప్పుడు

77, 70 కి దూరంగావుంది, 77, 80 కి దగ్గరగావుంది

అందువల్ల 77 **ను** 80 **కి అందాజు వేయబడింది.**

35, 30 మరియు 40 ల మధ్యవుంది.

35 ను 40 కి అందాజు వేయవచ్చు.

© KTRS NOT TO BE REPUBLISHED

రెండంకెల సంఖ్యలో ఒక్కట్ల స్థానంలో 5 లేదా 5 కంటే ఎక్కువ వుంటే ముందు వున్న 10 కి అందాజువేయాలి.	రెండంకెల సంఖ్యలో ఒక్కట్ల స్థానంలో 5 కంటే తక్కువ వుంటే ఆ సంఖ్యను వెనుకటి 10 కి అందాజు వేయాలి.
45 ⟶ 50 86 ⟶ 90 58 ⟶ 60	44 ⟶ 40 83 ⟶ 80 31 ⟶ 30

దగ్గరగా వుంటే అందాజు వేయండి.

21	⟶	20	75	⟶	☐
36	⟶	☐	67	⟶	☐
44	⟶	☐	82	⟶	☐
51	⟶	☐	23	⟶	☐

అందాజు మొత్తం:

ఉదాహరణ 1:

3 6	36 కి పదుల స్థానానికి అందాజు విలువ = 40
+ 5 1	51 కి పదుల స్థానానికి అందాజు విలువ = 50
	అందాజు మొత్తం = 90

ఉదాహరణ 2:

2 9	29 కి పదుల స్థానానికి అందాజు = ☐
+ 1 1	11 కి పదుల స్థానానికి అందాజు = ☐
	అందాజు మొత్తం = ☐

అభ్యాసాలు

I. కింది వాటిని అందాజు ద్వారా సంకలనం చేయండి.

	మాదరి : 28 + 32	30 + 30 = 60
1)	41 + 36	☐ + ☐ = ☐
2)	18 + 12	☐ + ☐ = ☐
3)	27 + 24	☐ + ☐ = ☐
4)	14 + 36	☐ + ☐ = ☐
5)	18 + 28	☐ + ☐ = ☐
6)	35 + 21	☐ + ☐ = ☐
7)	54 + 16	☐ + ☐ = ☐

@KTBS NOT TO BE REPUBLISHED

అందాజు వ్యత్యాసం.

ఉదాహరణ 1:

2 6	26 కి పదుల స్థానానికి అందాజు = 30
- 1 8	18 కి పదుల స్థానానికి అందాజు = 20
	అందాజు వ్యస్యాసం = 10

ఉదాహరణ 2:

3 9	39కి పదుల స్థానానికి అందాజు =	☐
- 1 3	13కి పదుల స్థానానికి అందాజు =	☐
	అందాజు వ్యవ్యాసం =	☐

కింది వాటిని మాదిరిలో చూపినట్లు వ్యత్యాసం కనుక్కోండి.


మాదరి	38 - 14	40 - 10 = 30
1	27 - 18	☐ - ☐ = ☐
2	74 - 13	☐ - ☐ = ☐
3	21 - 11	☐ - ☐ = ☐
4	47 - 16	☐ - ☐ = ☐
5	54 - 41	☐ - ☐ = ☐
6	65 - 21	☐ - ☐ = ☐
7	49 - 11	☐ - ☐ = ☐
8	54 - 27	☐ - ☐ = ☐

@KTBS NOT TO BE REPUBLISHED

వాక్యరూపంలో గల సరళ సంకలనం/వ్యవకలన సమస్యలను సాధించడం మరియు సన్నివేశాలను రాయడం.

సంకలన సమస్యలు / సన్నివేశాన్ని రాయడం.

- 4 + 3 = ?




రాము దగ్గర 4 చాక్లెట్లున్నాయి.

మేరి వద్ద 3 చాక్లెట్లున్నాయి.

వారిద్దరి వద్ద వున్న మొత్తం చాక్లెట్లు ఎన్ని ?

• 12 + 8 = ?



రజియా దగ్గర 12 గోళీలు వున్నవి. ఆటలో 8 గోళీలు గెలిచిన, రజియా దగ్గరున్న మొత్తం గోళీలు ఎన్ని ?

అభ్యాసాలు

I. మాదిరిలో చూపినట్లు ఈ కింది లెక్కల్ని వాక్య రూపంలో నిత్యజీవిత సమస్యలు సన్నివేశాలను మౌఖికంగా చెప్పండి.

మాదిరి: 5 + 4 = ? ఆంటోని దగ్గర 5 నోటు పుస్తకాలున్నవి. మరలా 4 నోటు పుస్తకాల్ని కొనిన మొత్తం అతని వద్దవున్న నోటు పుస్తకాలు ఎన్ని ?
1) 12 + 11 = ?
2) 18 + 12 = ?
3) 25 + 6 = ?
4) 34 + 17 = ?
5) 20 + 26 = ?


@KTBS NOT TO BE REPUBLISHED

వ్యవకలన సమస్యలను ఉపయోగించి సన్నివేశాలను రాయడం.

ఉదాహరణ 1:

అనూషా దగ్గర ₹10 వుంటే, అందులో ₹3 లకు పెన్సిలు కొన్నది. మిగిలిన డబ్బు ఎంత?





- 10 - 3 = ?

ఉదాహరణ 2:

బెలూన్ వ్యాపారి దగ్గర 25 బెలూన్ లున్నాయి. వాటిలో 13 బెలూన్‌లు అమ్మిన, అతని దగ్గర మిగిలిన బెలూన్‌లు ఎన్ని?



- 25 - 13 = ?

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు


మాదిరిలో చూపినట్లు, కింది లెక్కలను వాక్యరూపంలో నిత్యజీవిత సమస్యలు/ సన్నివేశాలను మౌఖికంగా చెప్పండి.

మాదిరి : 21 - 9 = ? ఒక సైకిల్ అంగడిలో 21 సైకిళ్ళు వుండేవి వాటిలో 9 సైకిళ్ళను అమ్మిన మిగిలినవి ఎన్ని ?
1) 18 - 14 = ?
2) 26 - 11 = ?
3) 46 - 18 = ?
4) 28 - 13 = ?
5) 30 - 10 = ?

@KTBS NOT TO BE REPUBLISHED

మౌఖిక సంకలనం మరియు వ్యవకలనం.

కార్యాచరణం:





చీమ 10వ ఇంటినుండి 10 ఇండ్లు దాటిన ఏ ఇల్లు చేరుతుంది ?

ఈగ ఏ ఇంటిలో వుంది ?



ఈగ 23 వ ఇంటిలో వుంది

ఈగ వరుసగా 10 ఇండ్లు జరిగిన ఏ ఇంటికి చేరుతుంది ?

@KTBS NOT TO BE REPUBLISHED

ఉదాహరణ 1:

13 కు 12 ను కూడండి.

13 + 10 + 2	లేదా	13 + 2 + 10
23 + 2		15 + 10
= 25		= 25

ఉదాహరణ 2:

25 లో 12 ను తీసివేయండి.

25 - 10 - 2	లేదా	25 - 2 - 10
15 - 2		23 - 10
= 13		= 13

సంఖ్యా చిత్రమునుపయోగించి లెక్క చేయండి.

41	42	43	44	45	46	47	48	49	50
31	32	33	34	35	36	37	38	39	40
21	22	23	24	25	26	27	28	29	30
11	12	13	14	15	16	17	18	19	20
1	2	3	4	5	6	7	8	9	10

22 + 13 = ?

→ 3

10 ↑	32	33	34	35
	22			

22 నుండి 10 గములత ముందుకు వెళ్ళిన 32వ గది వస్తుంది.

32 నుండి 3 గములత ముందుకు వెళ్ళిన 35వ గది వస్తుంది.

• 18 + 12 = ☐

18 కు 10 చేర్చిన. 18 + 10 = 28

18 కు 2 చేర్చిన, 28 + 2 = 30

10 → 2

28	29	30
18		

• 36 - 13 = ☐

36 లో 10 తీసివేస్తే = 26

26 లో 3 తీసివేస్తే = 23

			36
23	24	25	26
1	1	1	

} 10

• 48 - 15 = ☐

48 లో 10 తీసివేస్తే = ☐

38 లో 5 తీసివేస్తే = ☐

					48
33	34	35	36	37	38
1	1	1	1	1	

} 10

• 24 + 13 = ☐

= 24 + 10 + 3

= 34 + 3

= 37

• 28 - 15 = ☐

= 28 - 10 - 5

= 18 - 5

= 13

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. మాదిరిలో చూపినట్లు మనసులోనే కూడండి.

మాదిరి:

14 + 12

= 14 + 10 + 2

= 24 + 2

= 26

మౌఖిక లెక్కలు

1) 23 + 11

= 23 + 10 + ☐

= 33 + ☐

= ☐

2) 19 + 23

= 19 + ☐ + ☐

= 39 + ☐

= ☐

3) 61 + 13

= 61 + 10 + ☐

= ☐ + 3

= ☐

4) 44 + 11

= ☐ + 10 + 1

= 54 + ☐

= ☐

@KTBS NOT TO BE REPUBLISHED

II. మాదిరిలో చూపినట్లు మనసులోనే తీసివేయండి:

మాదిరి:

36 - 14

= 36 - 10 - 4

= 26 - 4

= 22

మౌఖిక లెక్కలు

1) 48 - 13

= 48 - 10 -3

= ☐ - 3

= ☐

2) 36 - 13

= 36 - ☐ - ☐

= 26 - ☐

= 23

3) 28 - 16

28 - ☐ - 6

18 - ☐

= ☐

4) 53 - 12


= ☐ - ☐ - 2

= 43 - ☐

= ☐

@KTBS NOT TO BE REPUBLISHED

నిత్య జీవిత మౌఖిక సంకలనం మరియు వ్యవకలనం :



రేఖ : నా వద్ద ₹20 ఉన్నాయనుకోండి. మానాన్న నాకు ₹10 ఇస్తే నాదగ్గర ఎంత అవుతుంది ?

రెహమాన్ : ఇంతేనా ₹30 అవుతుంది.

రేఖ : ఇది చాలా సులభం అందుకే త్వరగా చేశావు. ఇప్పుడు ఒక లెక్క చెప్తాను. చేస్తావా ? మా తరగతిలో 18 మంది ఆడపిల్లలు, 12 మంది మగపిల్లలున్నారు.అయితే తరగతిలోని మొత్తం పిల్లలు ఎందరు ?

రెహమాన్ : 18 మంది ఆడపిల్లలు, 12 మంది మగపిల్లలు అంటే మొత్తం 30 మంది పిల్లలు.

రేఖ : ఇంత త్వరగా ఎలా చేశావు ?

రెహమాన్ : మొదటి 18 కి 2 చేర్చాను. తరువాత 20 కి 10 చేర్చి, జవాబు చెప్పాను.

రేఖ : ఐతే ఇప్పుడు తీసివేత లెక్క ఒకటి చేస్తావా ? నా వద్ద ₹20 ఉన్నాయను కోండి.మానాన్న నాకు ₹50 వుండేవి. అందులో నుండి ₹20 కి నోటు పుస్తకం కొన్నాను. మిగిలిన డబ్బు ఎంత ?

రెహమాన్ : 50 లో 20 తీసివేసిన 30 మిగులును.

రేఖ : ఇది చాలా సులభంకదా ! ఇప్పుడు ఇంకొక లెక్క ఇస్తాను చేస్తావా ! 45 లో 23 తీసివేసి చూడు.

రెహమాన్ : 22 జవాబు సరియేనా !

రేఖ : ఇది ఇంత త్వరగా ఎలా చేశావు ?

రెహమాన్ : మొదటి 45 లో 20 తీసివేసిన 25 మిగులును. తరువాత 25 లో 3 తీసివేసిన 22 మిగులుతుంది కదా !

© SCERT NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. మౌఖికంగా సమాధానం చెప్పండి.

1) మహేష్ దగ్గర ₹ 30 వుంది. అందులో ₹ 15 ఖర్చు చేసిన అతని వద్ద మిగిలిన డబ్బు ఎంత ?

2) అమిత్ వద్ద 15 గోళీలుండేవి. పవన్ దగ్గర 5 గోళీలు ఇప్పించుకొన్న ఇప్పుడు అమిలో వద్దవున్న గోళీలు ఎన్ని ?

3) రెహమాన్ ₹ 50 తీసుకుని కూరగాయలు కొనడానికి వెళ్ళాడు. ₹ 28 కు కూరకాయలు కొన్నచో, అతని దగ్గర మిగిలే డబ్బు ఎంత ?

4) ఒక తరగతిలోని 26 మంది పిల్లలలో, 3 మంది గైరు హాజరయితే, హాజరైన పిల్లల సంఖ్య ఎంత ?

5) డేవిడ్ క్రికెట్ ఆటలో మొదటి ఇన్నింగ్స్‌లో 60 పరుగులను గడిచాడు. తరువాత 2వ ఇన్నింగ్స్‌లో 36 పరుగులను గడిస్తే, అతను గడించిన మొత్తం పరుగులు ఎన్ని ?

II . మౌఖికంగా జవాబులివ్వండి.

అ. 1) 6 + 4 5) 40 + 3
2) 8 + 12 6) 60 + 8
3) 20 + 13 7) 20 + 43
4) 30 + 10 8) 60 + 15

ఆ. 1) 6 - 4 2) 48 - 18
3) 12 - 6 4) 36 - 25
5) 24 - 14 6) 18 - 14
7) 13 - 10 8) 26 - 26

ఇవ్వబడిన సమస్యలు సంకలనం/వ్యవకలన సమస్యలా? గుర్తించండి.

తరగతిలో సంకలనం, వ్యవకలనానికి సంబంధించిన నిత్య జీవన సమస్యలను ఇచ్చి, అవి సంకలనానికి సంబంధించినవో లేదా వ్యవకలనానికి సంబంధించినవో చెర్చించండి.

1) మేరి దగ్గర ₹ 75 ఉన్నాయి. ఆమె అన్న థామస్ ₹ 18 లను ఇస్తే, మేరి దగ్గర ఉన్న డబ్బు ఎంత ?

@KTBS NOT TO BE REPUBLISHED

- ఈ సమస్యలో మేరి దగ్గర ఇదివరకే ₹ 75 ఉండి, ఆమెకు అన్న థామస్ ₹18 ఇవ్వడం వల్ల ఆమె దగ్గర ఉన్న డబ్బు ఎక్కువ కావాలి. అనగా 75కు 18 ని చేర్చాలి. అందు వల్ల సంకలనం చేయాలి.

2) ఒక తరగతిలో 48 మంది పిల్లలు దాఖలా అయి, ఒక రోజు 36 మంది పిల్లలు హాజరయితే గైరుహాజరు అయిన వారు ఎంతమంది ?

- ఒక తరగతిలో 48 మంది పిల్లలకు 36 మంది మాత్రమే హాజరు కావడం వలన పిల్లల సంఖ్య కంటే హాజరైన వారి సంఖ్య తక్కువ ఉంది. అనగా గైరు హాజరైన వారిని కనుగొనడానికి వ్యవకలనం చేయాలి.

అభ్యాసాలు

కింది నిత్యజీవన సమస్యలను సంకలనం చేయాలా? లేదా వ్యవకలనం చేయాలా? అనుటను '✓' గుర్తు వేసి తెల్పండి.

1. అంకిత దగ్గర ₹ 39 ఉంది. అందులో ₹18 లకు నోటు పుస్తకం కొనుక్కుంటే ఆమెదగ్గర ఉన్న డబ్బు ఎంత ? సంకలనం / వ్యవకలనం.

2. ఒక ట్రక్‌లో 43 మూటలు బియ్యం, 29 మూటలు గోధుమలు వేయబడినవి., అలాగయితే ట్రక్‌లో ఉన్న మూటలెన్ని ? సంకలనం / వ్యవకలనం.

3. ఒక క్రికెట్ ఆటగాడు 24 రన్‌లు, మరొక ఆటగాడు 45 రన్‌లు చేస్తే, వారిద్దరు పొందిన మొత్తం రన్‌లు ఎన్ని ? సంకలనం / వ్యవకలనం.

4. ఒక అంగడిలో 35 గాలి పటాలున్నాయి. అందులో 18 గాలి పటాలను అమ్మితే అంగడిలో మిగిలిన గాలి పటాలు ఎన్ని ? సంకలనం / వ్యవకలనం.

5. ఒక టెంకాయల వ్యాపారి దగ్గర 84 టెంకాయలు ఉండేవి. వ్యాపారం చేసిన తరువాత 13 టెంకాయలు మిగిలితే, అతను అమ్మిన టెంకాయలు ఎన్ని ? సంకలనం / వ్యవకలనం.

© KIBS NOT TO BE REPUBLISHED

6. ఒక తోటలో 53 కొబ్బరి చెట్లు, 18 మామిడి చెట్లు ఉంటే, తోటలోని మొత్తం చెట్లు ఎన్ని ? సంకలనం / వ్యవకలనం

ఖాళీగావున్న గళ్ళలో సరైన గుర్తును ఉంచండి (+ / −).

1) 12 ☐ 8 = 20

2) 13 ☐ 3 = 10

3) 19 ☐ 4 = 23

4) 35 ☐ 13 = 48

5) 58 ☐ 18 = 40

6) 37 ☐ 13 = 50

7) 18 ☐ 12 = 6

8) 15 ☐ 15 = 30

9) 19 ☐ 11 = 8

10) 36 ☐ 16 = 20

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం - 5

N2N1C7

గుణాకారం

ఈ అధ్యాయం నేర్చుకొన్న తరువాత మీరు:


- పునరావర్తన సంకలనం ద్వారా గుణాకారం తెలుసు కుంటారు.
- ఎక్కాలు రాయగలరు.

కార్యాచరణం:

పిల్లలు వృత్తాకారంలో నిలబడి "ఎంతప్పా ఎంత? నువ్వుచెప్పిందెంత" ఆట ఆడాలి. వృత్తం మధ్యలో జట్టు నాయకుడు నిలబడాలి. మిగిలినవారు వృత్తంలో పరుగెత్తాలి. నాయకుడు ఈల వేసి 5 లోపల ఏదైనా సంఖ్య చెప్పవచ్చు. పిల్లలు పరుగెత్తడం ఆపి, చెప్పిన సంఖ్య అంత మంది గుంపుగా చేరాలి. గుంపుల సంఖ్యను లెక్కించి. మిగిలినవారు బయటకు వెళ్ళాలి. గుంపుల సంఖ్యను లెక్కించి, మిగిలిన వారు బయటరు వెళ్ళాలి. ఇలా ఆటను కొనసాగించాలి.

ఉదాహరణం:- 12 మంది పిల్లలు ఆడేఆట.

- జట్టు నాయకుడు '2' అని చెప్పినప్పుడు పిల్లలు ఈ విధంగా గుంపు అయినారు.




$2 + 2 + 2 + 2 + 2 + 2 = 12$

ఇక్కడ 2 ఆరు సార్లు పునరావృతమయింది.

దీనిని $2 \times 6 = 12$ అనిరాయాలి.

- నాయకుడు 3 అని చెప్పినప్పుడు పిల్లలు ఈ విధంగా గుంపు అయినారు.




$3 + 3 + 3 + 3 \times 12$

ఇక్కడ 3 నాలుగు సార్లు పునరావృతం అయినది.

దీనిని $3 \times 4 = 12$ అని రాయాలి.

© KTBS NOT TO BE REPUBLISHED

- జట్టు నాయకుడు 4 అని చెప్పినప్పుడు పిల్లలు ఈ విధంగా గుంపు అయినారు.



4 + 4 + 4 = 12


ఇక్కడ 4; 3 సార్లు పునరావృతం అయినది.

దీనిని 4 × 3 =12 అని రాయవచ్చు.

పై ఉదాహరణలో పునరావృత సంఖ్యల సంకలనం చేయబడినది.

పునరావృత సంకలనం యొక్క సులభరూపమే గుణాకారం.

మాదరిలో చూపినట్లు ఖాళీలను నింపండి:

గుంపులు	పునరావృత సంకలన రూపం	గుణకార రూపం
□□ □□□□	2 + 2 + 2 = 6	2 × 3 = 6
○○○○○ ○○○○○	5 + 5 = 10	
○○○ ○○○ ○○○ ○○○ ○○○ ○○○ ○○○ ○○○	6 + 6 + 6 + 6 = 24	
⬡⬡⬡⬡ ⬡⬡⬡⬡	4 + 4 = 8	
	3 + 3 + 3 = 9	

దీనిని గమనించండి:

2 ల 6 ల గుంపులు

2 + 2 + 2 + 2 + 2 + 2 = 12

2 × 6 = 12

2 × **6** = **12**

గుణ్యం × గుణకం = గుణలబ్ధం

దీనిని 2 ను 6 చే గుణించిన 12 అని చదువుతాము లేదా రెండు ఆర్ల పన్నెండు అని మౌఖికంగా చెప్పుతాం.


పునరావర్తన సంకలన సులభరూపమే గుణకారం. గుణకారపు గుర్తు 'X'.

NOT TO BE REPUBLISHED @KTPS

అభ్యాసాలు

I. బొమ్మను చూసి, పునరావర్తన సంకలన రూపం, గుణకార రూపం పూర్తి చేయండి:


1)



☐ + ☐ = ☐ = ☐

☐ × ☐ = ☐


2)



☐ + ☐ + ☐ + ☐ = ☐

☐ × ☐ = ☐

3)




☐ + ☐ + ☐ + ☐ + ☐ = ☐

☐ × ☐ = ☐

©KTBS NOT TO BE REPUBLISHED

II. మాదిరిలో చూపినట్లు జతపరచండి.



© KTBS NOT TO BE REPUBLISHED

III. మాదిరిలో చూపినట్లు ఖాళీలను నింపండి.

మాదిరి: 3 + 3 + 3 = 3 × 3 = 9

1) 2 + 2 + 2 + 2 = ------ = ------

2) 0 + 0 + 0 + 0 + 0 = ------ = ------

3) 5 + 5 + 5 + 5 + 5 + 5 = ------ = ------

4) 6 + 6 + 6 = ------ = ------

5) 4 + 4 + 4 = ------ = ------


ఏదైనా సంఖ్యను సున్నతో గుణించిన, వచ్చే గుణలబ్ధం సున్ననే అవుతుంది.

ఎక్కాలు రాయడం:

1 **వ ఎక్కం:**

1×1=1	1×2=2	1×3=3	1×4=4	1×5=5	1×6=6	1×7=7	1×8=8	1×9=9	1×10=10
									

2 **వ ఎక్కం:**




2×1 = 2
2×2 = 4
2×3 = 6
2×4 = 8
2×5 = 10
2×6 = 12
2×7 = 14
2×8 = 16
2×9 = 18
2×10=20

@KTBS NOT TO BE REPUBLISHED


5 వ ఎక్కం




$5 \times 1 = 5$




$5 \times 2 = 10$




$5 \times 3 = 15$




$5 \times 4 = 20$




$5 \times 5 = 25$




$5 \times 6 = 30$




$5 \times 7 = 35$



$5 \times 8 = 40$



$5 \times 9 = 45$



$5 \times 10 = 50$

NOT TO BE REPUBLISHED ©KTBS

కార్యాచరణం:

కడ్డీలు ఉపయోగించి లేదా గీతల్ని గీసి, 3 మరియు 4 వ ఎక్కాల్ని రాయండి.

అధ్యాయం - 6

భాగాహారం

R1T8I6


ఈ అధ్యాయం నేర్చుకున్న తరువాత మీరు:

- సమానంగా పంచడం ద్వారా భాగహారం తెలుసు కుంటారు.
- సమానంగా పంచడం ద్వారా భాగహారానికి సంబంధించిన కార్యా చరణాలు చేయగలరు.


@KTBS NOT TO BE REPUBLISHED

కార్యాచరణం 1:

రంగన్న పల్లెలో గంగమ్మ అనే అవ్వ వుండేది. ముగ్గురు మనవడు / మనవరాళ్ళు సెలవులలో ఇంటికి వచ్చారు. అవ్వ 6 మామీడి పండ్లు ఇచ్చి ముగ్గురూ సమానంగా పంచుకోండి అని చెప్పింది. అయితే ఒక్కొక్కరికి ఎన్ని మామిడి పండ్లు వస్తాయి ? వృత్తాలలో రాయండి.




కార్యాచరణం 2:



ట్రేలో 9 చాక్లెట్లున్నాయి. వీటిని ముగ్గురికి సమానంగా పంచిన, ఒక్కొక్కరికి లభించే చాక్లెట్లు ఎన్ని ?

 విమల	 శ్యామ్	 సుజాత	
			మొదటిసారి ఒక్కొక్కటి ముగ్గురికి పంచిన మిగిలినవి 6. 9 - 3 = 6
			రెండవ సారి ఒక్కొక్కటి పంచిన మిగిలినవి 3. 6 - 3 = 3
			మూడువసారి ఒక్కొక్కటి పంచిన మిగిలిన చాక్లెట్లు 0. 3 - 3 = 0


చిత్రాలలోగల వస్తువులను సమానంగా పంచండి:




NOT TO BE REPUBLISHED @KTBS

కింది బొమ్మలకు గీతగీసి, సమభాగాలు చేయండి.


మాదిరి :




3 సమభాగాలు



2 సమభాగాలు



2 సమభాగాలు




2 సమభాగాలు

అభ్యాసాలు

I. మాదిరిలో చూపినట్లు, కింది వస్తువులను సమానంగా పంచండి:

మాదిరి :

1)



2)



3)



4)




5)





@KTBS NOT TO BE REPUBLISHED


II. మాదిరిలో చూపినట్లు సమభాగాల్ని చేసి, రాయండి.


మాదిరి :















III. కిందివాటిని సమభాగాలుగా చేసి, పంచండి:










@KTBS
NOT TO BE REPUBLISHED

IV. మాదరిలో చూపినట్లు చొక్కాలకు గుండీలను పంచండి:


మాదిరి : **12** గుండీలను **2** చొక్కాలకు పంచండి.



6



6




1) **15** గుండీలను **3** చొక్కాలకు పంచండి.







2) **16** గుండీలను **4** చొక్కాలకు పంచండి.



©KTRS
NOT TO BE REPUBLISHED

NOTE

@KTBS
NOT TO BE REPUBLISHED

NOTE

@KTBS
NOT TO BE REPUBLISHED